నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కామారెడ్డి

మంగళవారం 17 అక్టోబర్ 2023
TUESDAY, OCTOBER 17, 2023 | KAMAREDDY | పేజీలు PAGES : 12


- సీఎం గుండెల నుంచి వచ్చిన పథకాలవి..
- గత మ్యానిఫెస్టో వంద శాతం అమలు చేశాం
- విలేకరుల సమావేశంలో స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

-వివరాలు 8 లో..



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

## కేసీఆర్ చెప్పింది చేస్తారు.. చేసిందే చెబుతారు

## తెలంగాణ భవితకు భరోసా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో

8

- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే హన్మంత్‌షిండే



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే

## కలిసి కట్టుగా పనిచేయాలి

- అధికారులకు కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ ఆదేశం
- ఆర్‌వోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో సమీక్ష

-వివరాలు IVలో..





# సకల జన సంబురం





3

- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై సర్వత్రా హర్షం
- కేసీఆర్ వరాలపై అంతటా ఆసక్తికర చర్చ
- ఆకట్టుకుంటున్న కేసీఆర్‌బీమా, సౌభాగ్యలక్ష్మి, సన్నబియ్యం హామీలు
- కొత్త పథకాల హామీపై జనంలో ఆసక్తి
- పాత పథకాల కొనసాగింపు.. సాయం పెంపు
- దసరాకు ముందే బీఆర్ఎస్ తెచ్చిన మ్యాని'ఫెస్టివల్'

**సకల జనుల** హితమే లక్ష్యంగా రూపొందిన బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. ప్రజా సంక్షేమమే పరమావధిగా సీఎం కేసీఆర్ ప్రకటించిన వరాల జల్లుపై అన్ని వర్గాల్లో ఆనందం వెల్లువెత్తుతున్నది. సన్నబియ్యం, కేసీఆర్ బీమా, సౌభాగ్యలక్ష్మి, వంటగ్యాస్‌పై సబ్సిడీ వంటి ఆకర్షణీయ పథకాలపై ప్రజల్లో ఆసక్తికర చర్చ జరుగుతున్నది. ఇప్పటికే రూపాయికి కిలోబియ్యం పథకంతో బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు కడుపు నిండా బువ్వ పెడుతున్నది. మరోసారి అధికారంలోకి వస్తే రేషన్‌షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేస్తామని కేసీఆర్ చేసిన ప్రకటన పేదలను సంతోషంలో ముంచెత్తింది. అలాగే, ప్రతి కుటుంబానికి బీమా ధీమా కల్పించడం, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, పేద మహిళలకు నెలకు రూ.3 వేల గౌరవభృతి, రైతుబంధు సాయం, ఆసరా పింఛన్ల పెంపు వంటి హామీలు జనాల్లోకి బలంగా వెళ్లాయి. ఉద్యోగులు, అగ్రవర్ణాలు, మైనార్టీల సంక్షేమానికి కూడా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో హామీలు ఇవ్వడంపై ద్వారా అన్ని వర్గాల్లో సంతోషం వ్యక్తమవుతున్నది. మొత్తంగా ఎక్కడ చూసినా కేసీఆర్ హామీలపైనే విస్తృతంగా చర్చ నడుస్తున్నది.

– కామారెడ్డి, అక్టోబర్ 16







విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వీజీగౌడ్, ఎమ్మెల్యే జాజాల

## కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శం

- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై ప్రజల నుంచి విశేష స్పందన
- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల, ఎన్నికల ఇన్‌చార్జి వీజీ గౌడ్

-వివరాలు 8 లో..